# ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక: 03 గురువారం, 04 సెప్టెంబర్ 2025 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


# అన్నా.. నాన్న జాగ్రత్త

## కేసీఆర్‌ను ఓడించేందుకు హరీశ్ డబ్బులు పంపించారు

## బీఆర్ఎస్‌ను చేజిక్కించుకునే కుట్రలు

హరీశ్, సంతోశ్‌లు బీఆర్ఎస్‌ను జలగల్లా పట్టిపీడిస్తున్నారు

ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వను

ఉపఎన్నికలో ఈటలను హరీశ్ గెలిపించారు

జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు



**ఆరడుగుల బుల్లెట్ నన్ను గాయం చేసింది**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

బీఆర్ఎస్‌లో తనపై కుట్రలు జరిగాయని... రాబోయే రోజుల్లో కేసీఆర్, కేటీఆర్‌లపై కూడా కుట్రలు జరుగుతాయని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ హరీశ్ రావు, సంతోష్ రావులపై తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీని జలగల్లా పట్టి పీడిస్తున్నారని మండిపడ్డారు. సిరిసిల్లలో కేటీఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీశ్ కు రూ. 60 లక్షలు పంపించారని ఆరోపించారు. ఈ విషయం తనకు తెలుసని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలతో హరీశ్, సంతోష్ అంటకాగుతున్నారని దుయ్యబట్టారు. సంతోష్ రావు బాధితులు చాలామంది తనకు ఫోన్లు చేస్తూ వారి బాధలను చెప్పుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఉంటే ఎంత... లేకపోతే ఎంత అని ..మిగతా 2లో





## కేసీఆర్ పక్కన కట్టప్ప

టీడీపీ నుంచి కేసీఆర్ బయటకు వస్తుంటే వద్దన్నాడు

హరీశ్, సంతోష్ మేకవన్నె పులులు

తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారు

పక్కన ఎమ్మెల్యేలను పెట్టుకోవాలని హరీశ్ చూశారు

మాజీ హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

02

# చేసిన పాపాలు ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటాయి

ప్రతిపక్ష కుటుంబ పంచాయితీలలో మాకు ఆసక్తి లేదు

నాలుగు కోట్ల ప్రజల వెంట నేను ఉన్నాను

కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటి పార్టీ

సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత వేడెక్కుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రతిపక్షంపై తీవ్రంగా విమర్శలు గుప్పించిన ఆయన, "చేసిన పాపాలు ..మిగతా 4లో

## పేదల ఆశయమే మా ఆత్మగౌరవం


ఖమ్మం ఉద్యమ చరిత్రను గుర్తు చేసిన సీఎం

ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు ఉండదు

పొంగులేటికి కీలక శాఖల బాధ్యతలు

కాంగ్రెస్ పేదల పార్టీ అని పునరుద్ఘాటన

04



## హైదరాబాద్‌కు అమిత్ షా

నగరవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం

సెప్టెంబర్ 6న ప్రత్యేక విమానంలో అమిత్ షా

స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా

02

# కవిత రాజీనామాతో ఒరిగేదేమీ లేదు

కాళేశ్వరం అవినీతి డైవర్షన్ కోసమే తెరపైకి కవిత అంశం

ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదు

కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేయడంపై కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ స్పందించారు. ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కవిత అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పంపిణీ, బర్రెల కొనుగోలు కుంభకోణాలపై సమగ్ర చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలు వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం కాలయాపన చేసిందని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం, ఫోన్ ట్యాపింగ్ కేసును ఎందుకు అప్పగించడం లేదని ఆయన ప్రశ్నించారు.





## మనోరంజన్ కోర్టుకు నాగార్జున, నాగచైతన్య

మంత్రి కొండా సురేఖపై కేసు..

మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా

న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం నమోదు చేసిన తండ్రీకొడుకులు

తమ ప్రతిష్టకు భంగం కలిగించారని నాగార్జున ఆరోపణ

హైదరాబాద్, ప్రజాస్వరం

ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగార్జున, ఆయన కుమారుడు నాగచైతన్య బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖపై వారు దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో భాగంగా వారిద్దరూ న్యాయస్థానం ముందు తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. మంత్రి కొండా ..మిగతా 2లో

## గణేశ్ మహా నిమజ్జనానికి ఏర్పాట్లు

29 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

అన్ని ఏర్పాట్లు పూర్తి .. సీపీ సీవీ ఆనంద్

ప్రధాన ఊరేగింపు మార్గంలో ప్రత్యేక చర్యలు

మిలాద్ ఉన్ నబి, అమిత్ షా పర్యటన నేపథ్యంలో అదనపు భద్రత

ట్యాంక్ బండ్‌పై ఏర్పాట్లు లేవంటూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆగ్రహం

వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని హెచ్చరిక



02

## కవిత కేసీఆర్ వదిలిన బాణం

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

అమెరికా వెళ్లి వచ్చాక వచ్చింది..

గురు కేటీఆర్ మీద నుంచి హరీశ్ వైపు తిప్పారు

కవిత చెప్పిన విషయాలు వాస్తవమే

పంపకాల్లో విభేదాలు వచ్చి పరస్పరం తిట్టుకుంటున్నారు!



02



## కవితను విమర్శిస్తే నష్టపోతారు: సీతక్క

బీఆర్ఎస్ మహిళా నేతలు జాగ్రత్తగా ఉండాలి.

ఎపిసోడ్ మొత్తం కేసీఆర్ కుటుంబం ఆడుతున్న డ్రామా

కాళేశ్వరం అవినీతి నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ ఎత్తుగడ

అక్రమ సంపాదన పంపకాల్లో తేడాలతోనే కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు

02

# ఉత్తరాది అతలాకుతలం

కుండపోత వర్షాలతో పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్

ఉత్తరభారతదేశంపై వరుణుడి ప్రతాపం

వరదల్లో 29 మంది మృతి, యాత్రలు రద్దు

ఢిల్లీలో ప్రమాద స్థాయిని దాటిన యమునా నది, పాత రైల్వే వంతెన మూసివేత

భారీ వర్షాల కారణంగా మాతా వైష్ణోదేవి యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

ఒడిశాలో వంతెన కొట్టుకుపోవడంతో ఏపీ, తెలంగాణకు నిలిచిన రోడ్డు మార్గం




హైదరాబాద్, ప్రజాస్వరం

ఉత్తర భారతదేశం గత కొన్ని రోజులుగా కుండపోత వర్షాలతో అతలాకుతలమవుతోంది. రుతుపవనాల తీవ్రతకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తోడవడంతో పలు రాష్ట్రాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడటంతో అనేక నగరాలు, గ్రామాలు నీట ..మిగతా 2లో

# హైదరాబాద్‌కు అమిత్ షా

- నగరవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం
- సెప్టెంబర్ 6న ప్రత్యేక విమానంలో అమిత్ షా
- స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా

హైదరాబాద్, ప్రజాస్వరం



భాగ్యనగరంలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 6న జరిగే ఈ మహా నిమజ్జన కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని వీహెచ్‌పీ తెలంగాణ విభాగం ప్రకటించింది. ఈ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు నగరవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు.సెప్టెంబర్ 6న మధ్యాహ్నం 1.10 గంటలకి ప్రత్యేక విమానంలో అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకుని భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు భాగ్యనగర్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫొటో ఎగ్జిబిషన్‌ను అమిత్ షా ప్రారంభిస్తారు. కమిటీ సభ్యులతో గ్రూప్ ఫొటో దిగుతారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్ క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం నాలుగు గంటలకు మొజంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుంటారు. అక్కడ గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు గణేశ్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# గణేశ్ మహా నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

- 29 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు
- అన్ని ఏర్పాట్లు పూర్తి .. సీపీ సీవీ ఆనంద్
- ప్రధాన ఊరేగింపు మార్గంలో ప్రత్యేక చర్యలు
- మిలాద్ ఉన్ నబి, అమిత్ షా పర్యటన నేపథ్యంలో అదనపు భద్రత
- ట్యాంక్ బండ్‌పై ఏర్పాట్లు లేవంటూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆగ్రహం
- వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని హెచ్చరిక

హైదరాబాద్, ప్రజాస్వరం



హైదరాబాద్‌లో సెప్టెంబరు 6న జరగనున్న గణేశ్ మహా నిమజ్జన వేడుకల కోసం పోలీస్ శాఖ సర్వం సిద్ధం చేస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ మేరకు దాదాపు 29 వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గడిచిన నెల రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేస్తున్నామని సీపీ తెలిపారు. నిమజ్జన ఊరేగింపు ప్రధాన మార్గమైన బాలాపూర్ రూట్‌ను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు. ఊరేగింపు వాహనాలకు చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించినట్లు వివరించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. బందోబస్తు కోసం నగరంలోని 20 వేల మంది పోలీసులతో పాటు, ఇతర జిల్లాల నుంచి 9 వేల మంది సిబ్బందిని రప్పిస్తున్నట్లు సీపీ ఆనంద్ పేర్కొన్నారు. వీరికి అదనంగా కేంద్ర బలగాలు కూడా సహకరిస్తాయని తెలిపారు. ఇదే సమయంలో సెప్టెంబర్ 6న మిలాద్ ఉన్ నబి ఊరేగింపు, 14న మరో ర్యాలీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటన కూడా ఉన్నాయని, వాటన్నిటికీ పటిష్టమైన భద్రత కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. నగరంలోని సమస్యాత్మక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామని, అక్కడ క్రైమ్ టీమ్స్ నిరంతరం గస్తీ కాస్తాయని చెప్పారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను పూర్తి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, నగరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ముఖ్యంగా ఏళ్ల తరబడి నిమజ్జనాలు జరుగుతున్న ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని ఆరోపించింది. దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేసింది. గత 45 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని గౌరవించి, యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో భక్తులతో కలిసి ఆందోళన చేపడతామని సమితి హెచ్చరించింది.



# మనోరంజన్ కోర్టుకు నాగార్జున, నాగచైతన్య

మొదటిపేజీ తరువాయి

సురేఖ గతంలో చేసిన కొన్ని వ్యాఖ్యలు తమ కుటుంబ ప్రతిష్ఠకు, పరువుకు నష్టం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ నాగార్జున కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా, నాగార్జునతో పాటు నాగచైతన్య కూడా తమ వాదనలను న్యాయమూర్తి ఎదుట రికార్డు చేయించారు. నాంపల్లిలోని మనోరంజన్ కోర్టులో ఈ విచారణ జరిగింది. ఇద్దరు ఒకేసారి కోర్టుకు రావడంతో అక్కడి ప్రాంగణంలో కాసేపు సందడి నెలకొంది. ఈ కేసు విచారణలో తండ్రీకొడుకులు తమ స్టేట్‌మెంట్లను న్యాయమూర్తికి సమర్పించడం కీలక పరిణామంగా భావిస్తున్నారు. నాగార్జున, నాగచైతన్య వాంగ్మూలాలను నమోదు చేసుకున్న న్యాయస్థానం ఈ కేసులో తదుపరి విచారణను చేపట్టనుంది.

# ఉత్తరాది అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి




మునిగాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హరియాణా, ఒడిశా సహా పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు ఓ ప్రధాన వంతెన కొట్టుకుపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో రోడ్డు మార్గం తెగిపోయింది.

**రాజధాని ఢిల్లీలో యమునా ఉగ్రరూపం**

జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఢిల్లీలో యమునా నది ఉగ్రరూపం దాల్చింది. మంగళవారం సాయంత్రానికే నది నీటిమట్టం 206.03 మీటర్లకు చేరడంతో ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. దీంతో అధికారులు చారిత్రాత్మక పాత రైల్వే వంతెనను (లోహ పుల్) మూసివేసి, నదీ తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు, గురుగ్రామ్‌లో అనేక అండర్‌పాస్‌లు, రోడ్లు నీట మునగడంతో ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోయింది. సెక్టర్ 63ఏ వద్ద కదర్‌పూర్ డ్యామ్ దెబ్బతినడంతో సమీప గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

**పంజాబ్, హరియాణాలలో జల ప్రళయం**

పంజాబ్‌లో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. 1988 తర్వాత రాష్ట్రంలో ఇంతటి భయంకరమైన వరదలు చూడలేదని అధికారులు చెబుతున్నారు. సట్లెజ్, బియాస్, రవి నదులు ఉప్పొంగడంతో 12 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ వరదల కారణంగా ఇప్పటివరకు 29 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 2.56 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ సెప్టెంబర్ 7 వరకు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. హరియాణాలోని యమునా నగర్, అంబాలా, కురుక్షేత్ర జిల్లాల్లోనూ రెడ్ అలర్ట్ కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, బీఎస్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటూ ఇప్పటివరకు 16,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

**హిమాచల్‌లో రికార్డు స్థాయి వర్షా లు**

పర్యాటక రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు రికార్డులు సృష్టిస్తున్నాయి. 1949 తర్వాత ఆగస్టు నెలలో 431.3 మి.మీ.ల అత్యధిక వర్షపాతం ఇక్కడే నమోదైంది. ఈ భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడి అనేక రోడ్లు, యాత్రా మార్గాలు ధ్వంసమయ్యాయి. దీంతో అధికారులు ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాతా వైష్ణోదేవి యాత్రను సెప్టెంబర్ 3 వరకు తాత్కాలికంగా నిలిపివేశారు.

**ఒడిశాలోనూ బీభత్సం..**

**ఏపీ, తెలంగాణకు కష్టాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భువనేశ్వర్, కటక్ వంటి నగరాలు నీటిలో తేలియాడుతున్నాయి. మల్కంగిరి జిల్లాలోని మోటు వద్ద కంగుర్‌కొండ వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఈ వంతెన కూలిపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో రోడ్డు మార్గం పూర్తిగా తెగిపోయింది. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మత్స్యకారులు సెప్టెంబర్ 3 వరకు సముద్రంలోకి వెళ్లవద్దని ఐఎండీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోనూ రాబోయే ఐదు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



# కవితను విమర్శిస్తే నష్టపోతారు:సీతక్క

- బీఆర్ఎస్ మహిళా నేతలు జాగ్రత్తగా ఉండాలి.
- ఎపిసోడ్ మొత్తం కేసీఆర్ కుటుంబం ఆడుతున్న డ్రామా
- కాళేశ్వరం అవినీతి నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ ఎత్తుగడ
- అక్రమ సంపాదన పంపకాల్లో తేడాలతోనే కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు

హైదరాబాద్, ప్రజాస్వరం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం మొత్తం ఒక పెద్ద కుటుంబ డ్రామా అని... కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత తన కుటుంబ సభ్యులపై చేసిన ఆరోపణల వెనుక పెద్ద కుట్ర ఉందని, అవినీతి సొమ్ము పంపకాల్లో వచ్చిన తేడాల వల్లే వారి మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఈరోజు మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా సీతక్క ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్, తన ఇంట్లోని నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించుకోలేని బలహీన స్థితిలో ఉన్నారా? అని సీతక్క ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతి బండారం బయటపడేసరికి, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు సృష్టించి అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అక్రమ సంపాదన, అవినీతి డబ్బు పంచుకోవడంలో వచ్చిన విభేదాలే ఈ డ్రామాకు కారణమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ములుగులో తన ఓటమి విషయాన్ని కూడా సీతక్క ప్రస్తావించారు. "సంతోష్ రావుకు బినామీ అయిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వేల కోట్లు సంపాదించారని కవితే స్వయంగా ఆరోపించారు. అదే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గత ఎన్నికల్లో ములుగులో నన్ను ఓడించడానికి వందల కోట్లు ఖర్చు పెట్టాడు. కవిత చేసిన ఈ బినామీ ఆస్తుల ఆరోపణలపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు?" అని ఆమె నిలదీశారు. అలాగే, కేటీఆర్ ప్రోత్సాహం లేకుండా కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సాధ్యమేనా? అని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్న కవిత... ఇప్పుడు హరీశ్ రావు, సంతోష్క రావులను టార్గెట్ చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ మహిళా నేతలు అప్రమత్తంగా ఉండాలని సీతక్క హితవు పలికారు. "రేపు కేసీఆర్ కుటుంబం మొత్తం మళ్లీ ఒక్కటవుతుంది. అనవసరంగా కేసీఆర్, కేటీఆర్ దృష్టిలో పడాలని కవితను విమర్శిస్తే మీకే నష్టం. అలా నోరు జారిన మహిళా నాయకులు కచ్చితంగా నష్టపోతారు" అని ఆమె హెచ్చరించారు.

# టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

- అమెరికా వెళ్లి వచ్చాక వచ్చింది..
- గురు కేటీఆర్ మీద నుంచి హరీశ్ వైపు తిప్పారు
- కవిత చెప్పిన విషయాలు వాస్తవమే
- పంపకాల్లో విభేదాలు వచ్చి పరస్పరం తిట్టుకుంటున్నారు!

హైదరాబాద్ ,ప్రజాస్వరం

అమెరికా పర్యటన అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కవిత ఇంతకాలం కేటీఆర్ మీద గురి పెట్టిన తన బాణాన్ని ఇప్పుడు హఠాత్తుగా హరీశ్ రావు వైపు మళ్లించారని ఆయన వ్యాఖ్యానించారు.కవితను కేసీఆర్ వదిలిన బాణంగా తాను భావిస్తున్నానని, ఇది కేసీఆర్ కుటుంబంలో జరుగుతున్న కొత్త నాటకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కవిత చెబుతున్న విషయాలన్నీ వాస్తవమేనని, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందని అన్నారు.

ఆస్తుల పంపకాల్లో విభేదాలు రావడంతోనే వారు ఇప్పుడు బయటపడుతున్నారని కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా చేయాలని ఎవరూ ప్రయత్నించడం లేదని, వారికి వారే చేసుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకుని ఇప్పుడు ఒకరినొకరు నిందించుకుంటున్నారని ఆయన అన్నారు.



# కేసీఆర్ పక్కన కట్టప్ప

- టీడీపీ నుంచి కేసీఆర్ బయటకు వస్తుంటే వద్దన్నాడు
- హరీశ్, సంతోష్ మేకవన్నె పులులు
- తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారు
- పక్కన ఎమ్మెల్యేలను పెట్టుకోవాలని హరీశ్ చూశారు
- మాజీ హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావు, సంతోష్‌రావు మేకవన్నె పులులు అని చెప్పినా కేసీఆర్ వినిపించుకోవడం లేదని కవిత అన్నారు. కేసీఆర్ పక్కన కట్టప్పలాంటి వాడు హరీశ్ రావు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారని... అందుకే తనను పార్టీ నుంచి బయటపడేశారని మండిపడ్డారు. రేపు కేసీఆర్ కు, కేటీఆర్ కు కూడా ఇదే జరుగుతుందని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. హరీశ్ రావు ఒకానొక దశలో తన పక్కన ఎమ్మెల్యేలను పెట్టుకోవాలని చూశాడని ఆరోపించారు. 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు అడిషనల్ ఫండింగ్ ఇచ్చారని తెలిపారు. ఈ ఫండింగ్ వ్యవహారం అంతా తనకు స్పష్టంగా తెలుసని చెప్పారు. తెలంగాణ సమాజం అత్యున్నతంగా ఉండాలని 'బంగారు తెలంగాణ' నినాదాన్ని కేసీఆర్ తెచ్చారని... హరీశ్, సంతోష్‌రావు ఇంట్లో బంగారం ఉంటే అది బంగారు తెలంగాణ కాదని అన్నారు.టీడీపీ నుంచి బయటకు వస్తుంటే కేసీఆర్ ను హరీశ్ ఆపే ప్రయత్నం చేశారని విమ

# అన్నా.. నాన్న జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి

తాను ఎప్పుడూ అనలేదని కవిత చెప్పారు. కేసీఆర్ లేని బీఆర్ఎస్ ఉంటే ఎంత... లేకపోతే ఎంత అని మాత్రమే తాను అన్నానని తెలిపారు. కేసీఆర్ కూతురుగా పుట్టిన తాను... ఆయనను, పార్టీని ఎందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటానని ప్రశ్నించారు. ప్రాణం పోయినా కేసీఆర్ కు అన్యాయం జరగనివ్వనని చెప్పారు. తనకు అధికారం, పదవులు ముఖ్యం కాదని... అధికారంలో ఉన్నా, లేకపోయినా ఒకే మాదిరి ఉంటానని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా తనను ప్రతిపక్ష ఎంపీగానే చూశారని తెలిపారు. ఆరడుగుల బుల్లెట్టే (హరీశ్ రావు) తనను గాయపరిచిందని కవిత మండిపడ్డారు. వీళ్లు ఇతర రాష్ట్రాలకు వెళ్లి... అక్కడి నుంచి కూడా కుట్రలు చేస్తారని అన్నారు. వీరి వల్లే విజయశాంతి, మైనంపల్లి, ఈటల వంటి నేతలు పార్టీ నుంచి వెళ్లిపోయారని చెప్పారు. ఉపఎన్నికలో ఈటలను హరీశ్ దగ్గరుండి గెలిపించారని అన్నారు. ఈ విషయాలన్నింటినీ ఇప్పటికైనా కేటీఆర్ గమనించాలని సూచించారు. "పార్టీలో ఏం జరుగుతోందో చూడండి నాన్న... బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్రలు జరుగుతున్నాయి" అని తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి అన్నారు.



## మాతృదేవోభవ కానుకల పంపిణీ

**మాసాయిపేట, సెప్టెంబర్ 4 (ప్రజాస్వరం)**


మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో బుధవారం మాతృదేవోభవ కానుకలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత ఖర్చులతో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, మందుల కిట్టు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కిట్టు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం తన వంతుగా ఈ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి సొసైటీ డైరెక్టర్ ఊదండపురం నరసింహులు గ్రామ అధ్యక్షుడు గున్నారపు శీను మాజీఎంపిటిసిసిద్దిరాములు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ నాగరాజు భూస్వామి పంబండ శంకర్ తదితరులు పాల్గొన్నారు



## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి

**శామీర్ పేట సెప్టెంబర్ 3(ప్రజాస్వరం) :**

ఆలియాబాద్ మున్సిపల్ పరిధి ఆలియాబాద్ లో సాయిరాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిరహ్హించారు. ఈ సందర్భంగా శ్మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆదిదేవుడు విఘ్న వినాయకుడు చల్లని దీవెనలు ఇచ్చే బొజ్జ గణపయ్యను పూజించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఆ గణేశుని ఆశీస్సులు ఆలియాబాద్, ఆలియాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుపై ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆ గణనాథుని కోరుకున్నట్టు తెలిపారు. గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యుల సహకారం వారి సమైక్యత గొప్పదని వారు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం కాలనీ ప్రజలే కాకుండా మున్సిపల్ ప్రజలకు సుభిక్షం కలగాలని మహాదేవుణ్ణి కోరారు. ఈ కార్యక్రమంలో మంచినీళ్ల రాకేష్, ఏం సందీప్, మణికంఠ, సందీప్, కార్తిక్,సత్తి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## హకీంపేట్ లో గాంధీ విగ్రహం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**శామీర్ పేట సెప్టెంబర్ 3(ప్రజాస్వరం)**

తూముకుంట మున్సిపల్ పరిధి హకీంపేట్ లో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ జాఫర్, వజ్జల శేశాంత్, విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, మాజీ కౌన్సిలర్ కోమటి పల్లి సురేష్, నాయకులు నిమ్మల రాజు యాదవ్, విద్యుత్ జూనియర్ లైన్ మెన్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# జీడి పునరుద్ధరణ ఎక్కడ

- **ఆర్టికల్చర్ అధికారులు జీడి రైతులకు ఉచిత సలహాలు తప్ప ప్రభుత్వం నుండి జీడి రైతులకు భరోసా ఎక్కడ**

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 3( ప్రజాస్వరం)**




ప్రతిరోజు ఆర్టికల్చర్ అధికారులు సెల్ ఫోన్ లోనూ వీడియో కాన్ఫరెన్స్ లోనూ సమావేశాల్లోనూ బిజీ బిజీ తప్ప ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం జీడి రైతులకు అందించలేని పరిస్థితి ఇప్పటికైనా వెంటనే జీడీ పునరుద్ధరణ పథకాన్ని ప్రారంభించి జీడి రైతులు అన్ని విధాలుగా భరోసా కల్పించాలని కోరుతూ కొమరాడ మండలం దేవ్ కోన పంచాయితీ బంగారం పేట గ్రామంలో గిరిజన రైతులు వేసిన జీడి తోటలను రైతులతో కలిసి బుధవారం పరిశీలించిన అనంతరం ఆ తోట వద్ద నుండి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో 8 మండలాలైన గుమ్మలక్ష్మీపురం కొమరాడ జిఎంవలస పార్వతీపురం సాలూరు పాసిపెంట మక్కువ మండలాల్లో జీడి పిక్క బతుకు పక్క అనే నినాదంతో గిరిజన రైతులకు సుమారు ఎనిమిది మండలాల్లో 65000 ఎకరాలజీడి పంట పండించే పరిస్థితి ఉందని అయితే ఇలాంటి సందర్భంలో ఆగస్టు సెప్టెంబర్ నెలలో జీడి పునరుద్ధరణ అంటే జీడి మొక్కలను కత్తిరించే పథకం అమలు చేస్తే డిసెంబర్ జనవరి నెలలో పూత బాగా వచ్చి ఫిబ్రవరి మార్చి నెలలో పంట అధిక దిగుబడి బాగా వచ్చే పరిస్థితి ఉండేదని ఇలాంటి సందర్భంలో ఐటీడీఏ అధికారులు పూర్తిగా ఆదుకునే పరిస్థితి లేదని అలాగే ఆర్టికల్చర్ అధికారులు జీడి రైతులకు ఉచిత సలహాలు తప్ప వారికి పూర్తిస్థాయిలో ఎరువులు పురుగుల మందులు స్ప్రేర్లు ఇచ్చి పువ్వు బాగా పూసే విధంగా అధిక దిగుబడి వచ్చే విధంగా ఆదుకోలేని పరిస్థితి ఉందని దీనివల్ల జీడి చాలా నష్టపోయే పరిస్థితి ఉంది ఎందుకంటే జీడి పునరుద్ధరణ పథకం అమలు చేయరు అలాగే ఎరువులు క్రిమి సహకార మందులు పువ్వు బాగా పూయడానికి మందులు పంట బాగా దిగిబడికొచ్చే మందులు సబ్సిడీ రూపంలో గాని ఉచితంగా నీ ఇవ్వరు అలాగే జీడి మొక్కలు కత్తిరించే యంత్రాలు గిరిజన జీడి రైతులకు సబ్సిడీ రూపంలో ఇవ్వని పరిస్థితి ఉందని అలాగే పండిన జీడి పిక్కలు కూడా సరైన గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోవడం వల్ల గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది కాబట్టి జీడి పునరుద్ధరణ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి అలాగే కిలో జీడి పిక్కలు పక్క శ్రీకాకుళం జిల్లాలో మాదిరిగా కిలో 200 రూపాయలు కొనుగోలు చేయాలి అలాగే క్రిమి సహకార మందులతో పాటు ఎరువులు ఫెయిర్లు పువ్వు బాగా రావడానికి పంట బాగా దిగుబడి రావడానికి వెంటనే ఇవ్వాలని అలాగే జీడి పంట వచ్చిన వెంటనే అన్ని మండలాల్లో జీడి పిక్కలు కొనుగోలు చేసే విధంగా ఉంటే పార్వతీపురంలో ప్రారంభించిన జీడి ఫ్యాక్టరీ కి చాలా ఉపయోగం ఉంది కానీ తూతూ మంత్రంగా జీడి పిక్కలు కొని కొన్ని రోజులు నడిపి తర్వాత వదిలేస్తే ఫ్యాక్టరీ కూడా నష్టం జరిగే పరిస్థితి ఉందని అలాగే ఐటిడిఏ అధికారులు మరియు ఆర్టికల్చర్ అధికారులు వెంటనే గ్రామాలకు వెళ్లి జీడి రైతుల యొక్క కష్టసుఖాలు తెలుసుకొని సమన్వయంతో జీడి పంట అభివృద్ధికి సూచనలు చలాలు ఇవ్వడంతో పాటు వాళ్లకు అన్ని విధాలుగా ఎరువులు పురుగులు మందులు పంట దిగుబడి కి కావలసిన అన్ని రకాల ఎరువులు పూర్తి స్థాయిలో ఉచితంగా గాని సబ్సిడీ రూపంలో గానీ గిరిజన రైతులు అందజేసి అన్ని విధాలుగా జీడి రైతులకు భరోసా కల్పించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ మరియు ఆర్టికల్చర్ అధికారులకు మరియు ఐటిడిఏ అధికారులకు విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో రైతుస్వామి నాయుడు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి శివుని నాయుడు పాల్గొన్నారుబంగారంపేట గ్రామంలో జీడి తోటను పరిశీలించిన అనంతరం పత్రిక విలేకరులతో జీడి తోటలో వేసిన రైతులతో కలిసి మాట్లాడుతున్న ఫోటో వీడియో అలాగే వరి కి వ్యాప్తి చెందిన తెగులను పరిశీలిస్తున్న ఆర్టికల్చర్ అసిస్టెంట్ మన్మధరావు ఫోటో వీడియో చూడగలరు

## డీజేలు, భారీ సౌండ్ సిస్టమ్స్ లకు అనుమతి లేదు

- **ఆకతాయి లపై షీ టీమ్స్ ప్రత్యేక పర్యవేక్షణ....**
- **పెద్ద విగ్రహాల నిర్వాహకులు జాగ్రత్త వహించాలి...**
- **వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు.....**
- **జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు..**

**మెదక్ సెప్టెంబర్ 03 (ప్రజా స్వరం)**



జిల్లాలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, భద్రతగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు వెల్లడించారు. బుధవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి విభాగం అప్రమత్తంగా పని చేయాలని అన్నారు. పోలీసులు సూచించిన ప్రదేశాలలోనే విగ్రహ నిమజ్జనం చేయాలని, సూచించని ప్రదేశాలకు వెళ్లరాదని స్పష్టం చేశారు.చిన్నారులను నీటి దగ్గర ఒంటరిగా వదిలేయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. డీజేలు, భారీ సౌండ్ సిస్టమ్స్ వాడటానికి అనుమతి లేదని, ఎవరైనా ఆ నియమాన్ని అతిక్రమిస్తే పరికరాలు స్వాధీనం చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున షీ టీమ్స్ ప్రత్యేక పర్యవేక్షణలో ఉంటాయని ఆయన అన్నారు. అసభ్యకర ప్రవర్తన ఏ విధంగానూ సహించబోమని హెచ్చరించారు. పెద్ద విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ వైర్లపై జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిమర్జన ఉత్సవాలు ఆనందకరంగా సాగాలంటే ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటించాలని, పోలీసులు చేస్తున్న బందోబస్తుకు ప్రజలు సహకరిస్తే వినాయక నిమజ్జనాలు విజయవంతంగా, సురక్షితంగా పూర్తవుతాయని పేర్కొన్నారు.

## ఎంజేపీలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**మోయినాబాద్,సెప్టెంబర్ 03 ప్రజాస్వరం**

మోయినాబాద్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 20252026 విద్యా సంవత్సరానికి గాను 2డి యామినేషన్, 3డి మల్టీ మీడియా, విభాగాల్లో బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. అర్హత గల అభ్యర్థులు, సర్టిఫికెట్లు,తో సహా మొహీనాబాద్ లోని ఎంజేపీ కళాశాలలో ఈనెల 15వ తేదీలోపు డెమో మరియు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని రంగారెడ్డి జిల్లా, రీజనల్ కోఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలిపారు.Mail id cga22099@gmail.com మరిన్ని వివరాలకు 9032644463,8465806380 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అన్నారు.



## పైసా ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీలో ఆరు కిలోల కణతి తొలగించిన ఆర్ వి ఎం వైద్య నిపుణులు

- **నిరుపేద రోగి ప్రమీలకు ఆర్ వి ఎం ఆస్పత్రిలోఆరోగ్యశ్రీ లో రూ. 10 లక్షల ఆపరేషన్ ఉచితం**
- **కణతిని తొలగించుటకు 10 గంటలు శ్రమించిన వైద్య బృందం**
- **ఆస్పత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు, బంధువులు**

**శామీర్ పేట సెప్టెంబర్ 3(ప్రజాస్వరం)**

పొట్టలో పెరుగుతున్న కనతి గడ్డతో భాధపడుతున్న ఓ మహిళకు అరుదైనా శస్త్రా చికిత్స చేసి పొట్టలో ఉన్న ఆరు కిలోల కనతిని ఆర్విఎం ఆస్పత్రి వైద్యులు తొలగించారు. వివరాల్లోకి వెళితే... పొప్ప రాజు ప్రమీల(37), భర్త పొప్ప రాజు రంగా కేశవనగర్ కాలనీ, మండలం, నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన పొప్పరాజు ప్రమీల గత కొంత కాలంగా పొట్ట లావుతో భాధపడుతుంది. పొట్ట తగ్గడం కోసం ప్రమీల ఉపవాసలు ఉండేది. చురుకుగానే ఉంటూ అన్ని పనులు చేసేది. కాగా చికిత్స కొరకు మహా నగరంలో ఓ పేరు గాంచిన హాస్పిటల్ కు వెళ్లగా పైసలతో కూడుకుని ప్రాణాపాయ స్థితిలో ఉందని ఆ హాస్పిటల్ డాక్టర్ లు వెల్లడించారు. దీంతో ఆనోటా ఈ నోటా ఆర్విఎం ఆస్పత్రిలో వైద్య సేవలు తెలుసుకుని వెంటనే



రాజీవ్ రహదారి ప్రక్కన గల ములుగు మండలం లక్ష్మక్కపల్లి వంటిమామిడిలో గల 1350 పడకల ఆర్వియం హాస్పిటల్లో శనివారం ఆర్వియం హాస్పిటల్లో చేరింది. పరీక్షించిన వైద్యులు ప్రమీలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి కడుపులో ఉన్న ఆరు కిలోల కనతి గడ్డ గతవారం నాడు శస్త్ర చికిత్స చేసి తొలగించారు. ప్రస్తుతం ప్రమీల ఆరోగ్యాంగా ఉందని వైద్యులు తెలిపారు. అరుదైనా శస్త్రాచికిత్స చేసి ప్రమీల ఆరోగ్యాన్ని కాపాడిన డాక్టర్లను ప్రమీల కుటుంబ సభ్యులు. బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ పొగడ్తలతో ముంచేత్తరు. ఆపరేషన్ చేసిన అపారమైన, అనుభవజ్ఞులైన సర్జికల్ అంకలాజీ డాక్టర్ క్రాంతి రెడ్డి, అసిస్టెంట్ డాక్టర్ ప్రసన్న, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ వంశీ కృష్ణ, స్త్రీ వైద్య నిపుణులు తేజస్వి, ఆర్.వి.ఎం ఆస్పత్రి డైరెక్టర్ గోపి కృష్ణ, సీఈఓ దేవరకొండ శ్రీనివాస్ రావు, మెడికల్ సువరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ సామాజిక వేత్త మంచి నీళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు కి అభినందించిన కూటమి నాయకులు



**మన్యం జిల్లా, సెప్టెంబర్ 3 ( ప్రజాస్వరం )**

కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, గుణద గ్రామానికి చెందిన జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు కి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించడం జరిగింది. బుధవారం నాడు కూటమి నాయకులందరూ కలిసి గుణద గ్రామంలో వారి స్వగృహంలో వారికి అభినందనలు తెలియజేశారు. ఎస్టి కమిషన్ సభ్యులకి పుష్పగుచ్చం ఇచ్చి, శాలువ కప్పి చిరు సన్మానం కూటమి నాయకులు చేశారు. ఎస్టి కమిషన్ సభ్యులుగా మీరు మంచి సేవలను మన గిరిజనులకు పూర్తిస్థాయిలో అందించాలని కూటమి నాయకులు కోరారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కడ్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం టిడిపి కన్వీనర్ అడ్డాకుల నరేష్, ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, కొమరాడ జనసేన కన్వీనర్ తెంటు శ్రీకర్, గుమ్మలక్ష్మీపురం బిజెపి కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నాయకులు సుదర్శన్ రావు, కొండల రావు, రామకృష్ణ, వెంకట్రావు, చలపతిరావు, నాగేశ్వరరావు, కార్తీక్, జయరాజ్, వేణు కుమార్, కృష్ణ, నియోజవర్గ నాయకులు కర్రీ వెంకటేష్ కుమార్ బుజ్జేశ్వరరావు, రామారావు, సుగ్రీవులు, జానకి, తదితరులు పాల్గొన్నారు.



# పండుగలు సోధర భావంతో జరుపుకోవాలి: అఫ్జల్ ఖాన్

**శామీర్ పేట సెప్టెంబర్ 3(ప్రజాస్వరం)**

సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ శామీర్ పేట్ లో కింగ్స్ యూత్ ఆద్వర్యంలో ప్రతిష్టించిన గణపతిని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు పండుగలు ఏవైనా సోధర భావం జరుపుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనాదిగా ఉన్న గంగా జమున కల్చర్ ను మరింత బలోపేతం చేయాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అఫ్జల్ ఖాన్ ఈ సందర్భంగా మాట్లాడుతు తెలిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు వాఢ వాడలో గణేష్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న యువతకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు కింగ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు :గడ్డం రమేష్

**శామీర్ పేట సెప్టెంబర్ 3 (ప్రజాస్వరం)**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఆడించడం జరుగుతుందని పొన్నాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ , మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ అన్నారు. బుధవారం ముడుచింతలపల్లి మున్సిపాలిటీ పొన్నాల గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ కృషితో పొన్నాల గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయడం జరిగింది. మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులు మెడబొయిన మౌనిక, కురాకుల జ్యోతి, బెస్మెట్ లెవెల్ నిర్మాణానికి హౌసింగ్ ఏఈ సుభాష్ రెడ్డి బిల్లు మంజూరి చేయడానికి ఫోటో తీసుకోవడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ గడ్డం రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తీని. నార్సింగరావు గౌడ్, కూరాకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- **ఎంపీ రఘునందన్ రావు**

**మెదక్ సెప్టెంబర్ 03 (ప్రజా స్వరం)**

మెదక్ జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలను ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో అన్ని శాఖల వారికీ సహకరిస్తూ నిర్వహించుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని నవాపేటలో ప్రతిష్టించిన నవోదయ గణేష్ మండలి వద్దకు వెళ్ళిన ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల వల్ల చెరువులు, కుంటలు నిండుగా ఉన్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని పోలీసులు, విద్యుత్తు శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సూచించిన నిబంధల ప్రకారం అందరి సహకారం, సమన్వయంతో నిమజ్జనోత్సవాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మెదక్ టౌన్ బీజేపీ ప్రెసిడెంట్ నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆశయమే మా ఆత్మగౌరవం

- ఖమ్మం ఉద్యమ చరిత్రను గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- "ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు ఉండదు".. పేదల కోసం హామీ
- పొంగులేటికి కీలక శాఖల బాధ్యతలు అప్పగించిన సీఎం
- "పేదల సంతోషమే మా ఆత్మగౌరవం".. కాంగ్రెస్ పేదల పార్టీ అని పునరుద్ఘాటన

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఖమ్మం జిల్లా పాల్వంచలో జరిగిన ఆత్మగౌరవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో ఖమ్మం ప్రత్యేకమైన స్థానం ఉందని గుర్తు చేస్తూ 1969లోనే తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది ఖమ్మం అని ఆయన అన్నారు. ప్రతి అంశంలో తొలుత స్పందించే చైతన్యం ఉన్న జిల్లా ఇది అని, కమ్యూనిస్టు సోదరులు కూడా మనతో అండగా నిలిచారు అని ఆయన అన్నారు. ఈ సభలు ఎన్నికల కోసం కాదని స్పష్టం చేస్తూ, పేదల సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి వేదికలు అవశ్యకమని ఆయన పేర్కొన్నారు. "పదేళ్లుగా ఇళ్ల కోసం పేదలు ఎదురుచూశారు. స్వంత ఇంటి కలను 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నెరవేర్చారు. హనుమాన్ గుడి లేని ఊరు ఉండవచ్చు, కానీ ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం మాత్రం ఉండదు" అని సీఎం వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎటువంటి తప్పు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. "సమర్థుడైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ గౌడ్ రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు ఆయన్ని నడిపిస్తున్నాయి. ఈ శాఖలు నా వద్ద పెట్టుకోవచ్చు కానీ ప్రజల కోసం పొంగులేటి కి ఇచ్చాను" అని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పేదల పార్టీ అని మరోసారి పునరుద్ఘాటిస్తూ, "మేము పేదరికంలో పుట్టాం. పేదరికం ఏమిటో మాకు తెలుసు. పేదల కష్టాలు మాకు బాగా అర్థం" అని సీఎం అన్నారు. మరోవైపు, బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పిస్తూ, "బీఆర్ఎస్ అనే పాములో కాలకుట్టిన విషం ఉంది. ఆ పామును చంపేశాం, మళ్లీ చూపాల్సిన అవసరం లేదు. వారు బంగళాలు, ఆస్తులు కూడబెట్టుకున్నారు. కానీ మేము పేదలకు ఇళ్లు, సన్నబియ్యం ఇస్తున్నాం" అని వ్యాఖ్యానించారు. ఖమ్మం నుంచి ఎన్నో మంచి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని గుర్తు చేసిన సీఎం, "ఐఏఎస్‌లు కావాలి, చదువుకోవాలి - ఇదే మా నినాదం. పేదల కళ్లల్లో ఆనందం చూడటమే మా నిజమైన సంపద" అని చెప్పారు. "ఒకనాడు జూబ్లీహిల్స్‌లో ఇల్లు కట్టుకున్నప్పుడు నాకు కలిగిన ఆనందం కన్నా, పేదరికంలో ఉన్న వారు స్వంత ఇల్లు పొందినప్పుడు వారి కళ్లల్లో కనిపించే సంతోషమే నాకు గొప్పది" అని ముఖ్యమంత్రి అన్నారు.

# చేసిన పాపాలు ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటాయి

**మొదటిపేజీ తరువాయి**

ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటాయి. అవి ఎక్కడికీ పోవు" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "నవ్వుతూ కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటున్నారు. కానీ చేసిన పాపాలు ఊరికే పోవు. తప్పకుండా అనుభవించాల్సిందే. చేసిన పాపాలు వెంటాడుతూనే ఉంటాయి" అని రేవంత్ వ్యాఖ్యానించారు.అంతేకాకుండా ప్రతిపక్ష నేతల మధ్య జరుగుతున్న అంతర్గత గొడవలపై కూడా ఆయన స్పందించారు. "మీ పంపకాలలో వచ్చిన పంచాయతీ మీరు పూడ్చుకోవాలి. మీ కుటుంబంలో, మీ వర్గంలో ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. ఆ విషయాల్లో మమ్మల్ని లాగకండి. మా ప్రభుత్వానికి, నాకు ఎలాంటి ఆసక్తి లేదు" అని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల వెనుక తాము ఉన్నారన్న ఆరోపణలపై కూడా సీఎం స్పందించారు. "హరీష్ రావు, సంతోష్ వెనుక రేవంత్ ఉన్నాడు అంటారు... మరొకరు కవిత వెనుక ఉన్నాడని అంటారు. నిజానికి నేను నాయకుణ్ణి. నేనుంటే ముందుంటా. మా వాళ్లకు తోడుంటా. అంత చెత్త గళ్ళ వెనుక నేను ఎందుకు ఉండాలి? నాలుగు కోట్ల ప్రజల వెంట నేను ఉన్నాను, వారికోసం పని చేస్తాను" అని చెప్పారు. ప్రతిపక్షాలపై మరోసారి కఠినంగా విమర్శలు చేస్తూ, "మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో తిరస్కరించారు. మీ పార్టీ కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటిది. కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ" అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.



# 20 లీటర్ల నాటు సారాయి తో ఒక వ్యక్తి అరెస్టు

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 3 ( ప్రజాస్వరం )**



నవోదయం 2.0 కార్యక్రమంలో అమలు లో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో ఉన్న జియ్యమవలస మండలం లో గల కన్నపు దొరవలస గ్రామ పరిధిలో నాటు సారా అమ్మకాలు నిరోధించే ఉద్దేశ్యం తో ఈరోజు ఉదయం దాడులు నిర్వహించగా 20 లీటర్లు నాటు సారాయీ కలిగి ఉన్న చినమేరంగి గ్రామానికి చెందిన వెలగాడ మురళి ,తండ్రి పేరు లేటు జాన్ ను అరెస్ట్ చేయడం జరిగింది.అలాగే అతడికి నాటు సారా సప్లయ్ చేసిన వారి కోసం తదుపరి విచారణ చేసి వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని మరియు ఈ రోజు పాత కేసులో ముద్దాయి గా గుర్తించబడిన గుమలక్ష్మి పురం మండలం సవర కోటపాడు కు చెందిన బిడ్డిక్ కృష్ణ ను అరెస్టు చేసి వీరిద్దరిని రిమాండ్ కు పంపడం జరిగింది.




# పచ్చని ప్రపంచం కోసం మొక్కల పంపిణీ

- **ఎస్ సొసైటీ అధ్యక్షులు షేక్ గౌసిక్**

**మన్యం జిల్లా,సెప్టెంబర్ 3 (ప్రజాస్వరం)**

కురుపాం గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి .కొత్త కోట మల్లి ఖర్జున రావు గారు సహకారంతో యస్ సొసైటీ ఆధ్వర్యంలో బియ్యలవల్లస పంచాయితి దురబిలి గ్రామంలోని 75 కుటుంబాల వారికి హైబ్రిడ్ వెరైటీ మామిడి, సపోటా , జామి మొక్కలను వితరణగా అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం వలన పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్య భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలాగే అన్న దానం తో పాటు మొక్కలను దానం చేయాలని కోరారు . ఈ సందర్భంగా యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ ఎవరైనా దాతలు ముందుకు వచ్చి పండ్ల మొక్కలు అందిస్తే ఆదివాసీ గ్రామాల్లో రైతులకు అందించటం తో పాటు వాటిని సంరక్షించేలా తోడ్పాటు అందిస్తామని అన్నారు , ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పువ్వల అజ్జరి, మాజీ సర్పంచ్ పువ్వాల పత్తి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు .




# అమీర్ కరాటే అకాడమీ విద్యార్థులకు బంగారు పథకాలు

- **సౌత్ ఇండియా ఛాంపియన్షిప్ లో కనబరిచిన ప్రతిభ**
- **1 గోల్డ్ 2 సిల్వర్ 5 కాంస్య పథకాలు**

**మహబూబాబాద్, ప్రజాస్వరం**

మహబూబాబాద్ జిల్లాకు చెందిన కరాటే ఇండియా ఆర్గనైజేషన్ డిస్టిక్ సెక్రటరీ అమీర్ పాషా విద్యార్థులు బెంగళూరులో జరిగిన సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్ షిప్ ఆగస్ట్ (30, 31) 2025 లో జరిగిన కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మొదటి స్థానం గెలుపొందిన మోహమ్మద్ సానియా వయసు 8 స. (కూమిటే 25 కేజీలు) విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం(2 వ) మిడిదొడ్డి సంతోష్ కుమార్ 12 స.(కూమిటే _40 కేజీలు) వెండి పతకం (3వ) కొనేటి థమన్ 11స. (కూమిటే 40 కేజీలు) వెండి పథకం (4వ) బండి హర్షిత్ రాజ్ 13 స. కటా విభాగంలో కాంస్య పతకం (5వ) బనోత్ వర్షిత్ 8 స. కటా విభాగంలో కాంస్య పతకం (6వ) అబ్బర బోయిన రోహిత్ 6స . కటా విభాగంలో కాంస్య పతకం (7) గోలుసుల దేవ్వంశ్ సాయి 10 స .(కూమిటే 25 కేజీలు) కాంస్య పథకం (8వ) సమ్మెట ఆరుష్ 8స . (కూమిటే +35 కేజీలు) కాంస్య పతకం గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా క్రీడా అధికారి (డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్) ఓలేటి జ్యోతి విజేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కరాటే ఇండియా ఆర్గనైజేషన్ డిస్టిక్ సెక్రటరీ అమీర్ పాషా మాట్లాడుతూ నా విద్యార్థులు క్రీడలు ఆడి 8 మంది 8 పథకాలు సాధించి మహబూబాబాద్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంలో వారి కృషి అభినందనీయం అని తెలుపుతూ, భవిష్యత్తులో నా విద్యార్థులను నేషనల్ స్థాయి క్రీడలలో ఎక్కువ మంది విజయాలు సాధించే దిశగా వారికి దృఢమైన శిక్షణ అందించి వారి ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పథకాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు వారి విజయాల పట్ల కోచ్ వారికి అందిస్తున్న ప్రత్యేకమైన శిక్షణ పట్ల హర్షం వ్యక్తం చేశారు.




# మెరుగైన వైద్యం అందించాలి

- **అంకితభావంతో విధులు నిర్వహించండి**
- **సహాయ కలెక్టర్ సాహిత్**

**అల్లూరి జిల్లా పాడేరు, ప్రజాస్వరం:**

అంకితభావంతో విధులు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించాలని పాడేరు సహాయ కలెక్టర్ సాహిత్ అన్నారు. ఆశా దీనిత్సవం సందర్భంగా మంగళవారం సహాయ కలెక్టర్ సాహిత్ పాడేరు మండలం మినిములురు పిహెచ్సి పనుల నిర్వహణ పరిశీలించారు. అనంతరం ఆశా డే సమావేశానికి హాజరయ్యారు. ఆశా జాబ్ చార్ట్, రిపోర్టింగ్, రిఫెరల్ సర్వీసెస్, యాంటెనాటల్, ప్రసవానంతర కేసుల సేవలు. పిహెచ్సి పిహెచ్సి వద్ద కార్యకలాపాలు, మందుల రికార్డులు, వ్యాక్సిన్, ప్రయోగశాల సేవలు, డెలివరీలు, వార్డ్ విధులు. రిఫెరల్ సర్వీసెస్, అంబులెన్స్ మెయింటెనెన్స్, సికిల్ సెల్ అనీమియా, టిబి, హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్వహణ పై ఆరాతీశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో విధులు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అదించాలన్నారు. ఈ పర్యటనలో సహాయ కలెక్టర్ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.విశ్వేశ్వర నాయుడు, డా. సాయిశ్రీ, డా అఖిల్,పీహెచ్సీ సూపర్వైజర్లు, ఎఎన్ఎమ్లు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.




# ప్రజా డిమాండ్ గా మారిన దామోదరం సంజీవయ్య జిల్లా పేరు

**కర్నూలు, ప్రజాస్వరం**

కర్నూల్ జిల్లాకు ప్రజల ముఖ్యమంత్రి రాజకీయాలకు విలువలు నేర్పిన ఆదర్శ రాజకీయనాయకుడు దామోదరం సంజీవయ్య రి పేరును కర్నూల్ జిల్లాకు పెట్టాలని గత రెండువారాలుగా దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో భాగంగా నేడు కర్నూల్ జిల్లా కోర్ట్ ఆవరణలో వందలాది మంది న్యాయ వాదులతో దామోదరం సంజీవయ్యజిల్లాకు మద్దతుగా సంతకాలు సేకరించారు. కర్నూల్ బార్ అసోసియేషన్ నాయకులు శ్రీ హరినాథ్ చౌదరి ప్రధాన కార్యదర్శి కే. వెంకటేశ్వర్లను కలిసి విజ్ఞాపన పత్రం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి గౌరవధ్యక్షుడు నక్కలమిట్ట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దాసరి రామశేషయ్య కన్వీనర్ జె. వి కృష్ణయ్య గౌరవ సలహాదారు దామోదరం రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజా భీష్టాన్ని మన్నించి ప్రభుత్వం రాజకీయాల్లో విలువలతో జీవించిన వ్యక్తి దామోదరం సంజీవయ్య పేరు పెట్టి వారి పట్ల గౌరవాన్ని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి నాయకులు dr. గోవర్ధన్ వర్మ పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి

- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
- **ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**కరీంనగర్, ప్రజాస్వరం**




విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు.

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన లాంగ్వేజ్ లాంతర్న్, ఇంగ్లీష్, హిందీ, తెలుగు క్లబ్బు, సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గోమంగి మండలం ఏర్పాటు చేయాలి

- **అరకు ఎంపీ, అల్లూరి జిల్లా ఎస్పీ, పాడేరు ఎమ్మెల్యేలకు వినతులు.**

**అల్లూరి జిల్లా పాడేరు, ప్రజాస్వరం:**





గోమంగి కేంద్రంగా ప్రత్యాక మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ అరకు పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ గుమ్మ తనుజరానికి అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుగార్లకు వారి వారి కార్యాలయల నందు వెల్లి కలిసి మర్యాదపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గోమంగి కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ గత మూడు దశాబ్దాల నుండి గోమంగి మండల కావాలని పోరాడుతూ ఉన్నామని మా పోరాటానికి హేతుబద్ధమైన కారణాలు ఉన్నాయని ముఖ్యంగా పెదబయలు మండలం ఏర్పాటు చేయడం వల్ల ఇంజరీ గిన్నెలకోట జామిగూడా గ్రామపంచాయతీల యొక్క ప్రజలు వసరాలు తీర్చుకోలేక అనారోగ్యం వస్తే తీవ్ర ఆటంకాలు పడుతూ ఉన్నారని విద్య వైద్యం కొరకు వాగులు వంకలు దాటవలసిన పరిస్థితి నెలకొందని ఇటువంటి దుర్భర పరిస్థితులన్నింటిని నుండి ప్రజలకు విముక్తి కలగాలంటే 17 పంచాయితీలకుఅనుకోని కేంద్ర బిందువుగా ఉండి భౌగోళికంగా జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల గ్రామపంచాయతీలకు అన్ని విధాల అనుకూలంగా మంచి జరగాలి అంటే గోమంగిని నూతన మండలం చేయడం ఒకటే పరిష్కారమని, సాధన సమితి నాయకులు కోరడమైనది. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ తనుజరాని , ఎస్పీ అమిత్ బర్దన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజ్ సాధన సమితి నాయకులను కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గోమంగి మండల సాధన సమితి నాయకులు గంపరాయి ధనుంజయ్, జంపరంగి తిరుపతిరావు,ప్రధాన కార్యదర్శి కొమ్మ పృధ్వి రాజు, అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు, గౌరవాధ్యక్షులు కూడా బంజు బాబు, అధికార ప్రతినిధులు కొమ్మా అనంత పద్మనాభం, ఉపాధ్యక్షులు కూడా రాధాకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అయిన కోర్ర సత్తిబాబు, కూడ సుబ్రహ్మణ్యం, పోయిభ సతీష్, జర్సింగి నాగేశ్వరరావు, గంపరాయి రవి వర్మ, బత్తిరి నరేష్, కుంబిడి విక్టర్, యువరాజ్, కె పాల్ ప్రసాద్, డేవిడ్ రాజ్, పాంగి రమేష్. తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 5 న జీపీఓలకు నియామకపత్రాలు జారీ

- **అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**
- **సీసీఎల్ఏ లోకేష్ కుమార్**

**జగిత్యాల, ప్రజాస్వరం**

జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 146 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ఆ దేశించారు.

# సైబర్ నేరాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలి

- **సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ**
- **సైబర్ నేరాలు నివారణ,సైబర్ భద్రత కై "సైబర్ జాగ్రూక్త దివాస్"**

**జగిత్యాల,ప్రజాస్వరం**




విద్యార్ధి దశ నుండే సైబర్ నేరాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు నివారణ , సైబర్ భద్రత అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగ్రూక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్కేఎన్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు. యువత ఎక్కువగా సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్స్,బ్యాంకింగ్ యాప్లు, డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు. కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.

# గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకునికి 108 నైవేద్యాలు

**కోరుట్ల,:ప్రజాస్వరం :**

కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకునికి 108 నైవేద్యాలతో సమర్పించారు. ఇట్టి కార్యమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, వినాయకుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మహిళలందరూ 108 నైవేద్యాలతో వినాయకుని సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం టెండర్లో గౌడ్‌లకు 25 శాతం వాటా కల్పించాలి

**నర్సంపేట, ప్రజాస్వరం**

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతం కెటాయించడం జరిగిందన్నారు.కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు.కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు.మద్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని,బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్ళుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని,50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శిగా శ్యామ్ సుందర్ గౌడ్ నియామకం.....దుగ్గొండి మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ తెలిపారు.గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# తొగుట మండలంలో కలెక్టర్ కె. హైమావతి పర్యటన

**సిద్దిపేట, ప్రజాస్వరం**

తొగుట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. 30 కి పైగా ఓపి ఉన్నారని రోజు ఆసుపత్రికి పేషంట్ లు తాకిడి బాగా ఉంటుందని మెడికల్ ఆఫీసర్ రాధా కృష్ణ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స తో పాటు ఇంటిలో దోమలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తెలపాలని సూచించారు. ల్యాబ్ కి వెళ్ళి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు, టీ హబ్ కి పంపిన శాంపిల్స్ రిజల్ట్ గూర్చి ఆరా తీశారు. ఫీవర్ తగ్గని వారికి డెంగ్యూ ఇతరత్రా పరీక్షల కోసం టి హబ్ కి పంపిస్తున్నామని పంపిన మరుసటి రోజే రిజల్ట్స్ వస్తాయని ల్యాబ్ టెక్నీషియన్ కలెక్టర్ కి తెలిపారు. ఆయుష్ వైద్యాన్ని మెరుగుపరచాలని ఆయుష్ డాక్టర్ నీ ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ శుభ్రం జిల్లా మొత్తం ఉద్యోగులతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ రోజు మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు.అనంతరం తొగుట మండలంలో నీ తుక్కపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గ్రామ పంచాయతీ కావున ఇంటి నిర్మాణాలు దాదాపు స్లాబ్ లెవెల్ కి వచ్చాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు మహమ్మద్ బుజీ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. మరుగుదొడ్డి ఇంటి లోపల కాకుండా బయట నిర్మించుకోవాలని సూచించారు. 600 స్క్వేర్ ఫీట్ మాత్రం మించకుండా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మండలం లో కూడా 100% గ్రౌండింగ్ అయిన ఇండ్లు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఏం పి ఓ శ్యామల తదితరులు ఉన్నారు.


# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- **తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..**
- **కిచెన్ షెడ్ లో వండుతున్న వంటలను పరిశీలించిన ఎమ్మెల్యే.**
- **స్టోర్ రూమ్ లో కందిపప్పు, వంట నూనె, ఇతర వంట సామగ్రిని పరిశీలించిన ఎమ్మెల్యే.**
- **విద్యార్థుల సమస్యలను ఐటీడీఏ పీవో కు ఫోన్ లైన్లో వివరించిన ఎమ్మెల్యే**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రజాస్వరం**



భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ తరగతి గదిని ఎమ్మెల్యే తిరుగుతూ విద్యార్థుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకున్నారు. గత పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని కొత్త ఆర్వో ప్లాంట్ కావాలని, వేడి నీటి కొరకు గ్లీజర్, మూడు నెలల నుండి కాస్మోటిక్ సామాగ్రి ఇవ్వడం లేదని, డిజిటల్ క్లాస్ రూమ్స్ కావాలని, క్రీడా సామాగ్రి, దోమలు రాకుండా కిటికీలకు మెష్ డోర్లు ఏర్పాటు చేయాలని, ఫ్యాన్లు కూడా సరిగా తిరగడం లేదని తదితర సమస్యలను ఎమ్మెల్యేకు విద్యార్థులు తెలిపారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే ఏటూరునాగారం ఐటిడిఏ పీఓకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. సమస్యలను వీలైనంత త్వరగా ఎస్టిమేట్స్ వేసి పనులను ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థుల వసతి గృహాన్ని పక్కనున్న భవనంలోకి మార్చాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, ప్రజాస్వరం**

నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన 61 మంది కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్,పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్,మహ్మద్ ఆఫ్జల్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, ప్రజాస్వరం**

నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన 61 మంది కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్,పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్,మహ్మద్ ఆఫ్జల్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# గంజాయి ముఠా గుట్టు రట్టు

- **గంజాయి విలువ రూ. 3. 81 కోట్లు.**

**హన్మకొండ, ప్రజాస్వరం**

గంజాయి ముఠా గుట్టు రట్టు గంజాయి విలువ రూ. 3. 81 కోట్లు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. సుమారు రూ. 3.81 కోట్లకు పైగా విలువ చేసే 763.845 కిలోల గంజాయిని డ్రగ్ కంట్రోల్ టీమ్, ఖానాపురం పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో సూర్యాపేట జిల్లాకు చెందిన భూక్య సాయికుమార్, ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అందాల పాండు రెడ్డి, ఒడిశాకు చెందిన గుల్లారి మునిరాజ్, కొప్పు కోటయ్య ఉన్నారు. వీరు ఒడిశా నుంచి గంజాయిని రవాణా చేస్తున్నారని, మజ్జి కృష్ణ ఆదేశాల మేరకు ఈ పని చేస్తున్నారని సీపీ తెలిపారు.

# పక్కదారి పడుతున్న చౌక బియ్యం

- **బస్తాల కొద్ది అక్రమాలు**
- **అధికారుల అండతో పేదల బియ్యం స్మగ్లర్ల పరం**
- **అక్రమ దారులతో అధికారుల కుమ్మక్కు**
- **నేరుగా రైసు మిల్లులకు చేరుతున్న చౌక బియ్యం - అక్కడే పాలిష్**
- **నాయకులకు సన్మానాలు సత్కారాలు చేస్తున్న స్మగ్లర్లు**

**బద్వేలు, ప్రజాస్వరం ;**



ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న చౌక బియ్యం అధికారుల అండతో పెద్ద మొత్తంలో నల్ల బజారుకు తరలిపోతుంది బద్వేల్ కేంద్రంగా ప్రతినెల టన్నులకొద్ది చౌక బియ్యం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు ఇది చాలాకాలంగా జరుగుతున్న విషయం ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారు తమకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారపక్షం ప్రతిపక్షం నేతలకు పండుగ రోజుల్లో సన్మానాలు సత్కారాలు చేసి వారు మెప్పు పొందుతుంటారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఉగాది రంజాన్ పండుగ రోజుల్లో నాయకులకు సన్మానం సత్కారాలు జరిపిన సందర్భాలు ఉన్నాయి చౌక బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ప్రతినెల చౌక బియ్యం తరలించడం వల్ల అన్ని ఖర్చులు పోను కోటి రూపాయలు వరకు ఒక్కో అక్రమ దారునికి మిగులుతుందని విశ్వసనీయ సమాచారం సంబంధిత అధికారులకు అన్ని తెలిసి కూడా కనీసం నామమాత్రం చర్యలు తీసుకోవడం లేదుచౌక బియ్యం తరలించే వారు ఇచ్చే ముడుపులు కారణమని సమాచారం బద్వేలు కేంద్రంగా ప్రతి వార్డులో ఇంటికి వెళ్లి చౌక బియ్యాన్ని సేకరిస్తున్నారు కిలో 20 రూపాయలు ప్రకారం తీసుకుంటున్నారు చౌక బియ్యం తరలిస్తున్న వారు ఎవరు అనే విషయం ప్రత్యేకంగా చెప్పన అవసరం లేదు ఏ సమయంలో చౌక బియ్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు తరలిస్తున్న వెహికల్ నెంబర్ తో సహా అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ వారు ఏమి తెలియనట్లుగానే వ్యవహరిస్తారు రేషన్ బియ్యం ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు బద్వేల్ లో ఉన్నాయంటే ప్రతినెల ఏ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో చెప్పకనే తెలిసిపోతుంది బద్వేలు గోదాం నుంచి చౌక డిపోలకు రేషన్ బియ్యం చేరుతాయి ప్రతి నెల వచ్చే ఈ రేషన్ బియ్యం కొన్నిసార్లు డిపోలకు చేరకముందే నేరుగా గోదాం నుంచి స్టగ్లర్ల ప్రవేట్ గోడౌన్లకు చేరుతుంటాయి ఇది కూడా సంబంధిత అధికారులకు బాగా తెలుసు అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోరు సమయం లేనప్పుడు రేషన్ బియ్యాన్ని కొద్దిరోజులపాటు నిలువ ఉంచేందుకు స్మగ్లర్లు బద్వేలు కేంద్రంగా దాదాపు 10 వరకు ప్రైవేట్ గోదాములు ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం స్మగ్లర్ల నెట్వర్కు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు రేషన్ బియ్యం నిల్వ ఉంచే ప్రైవేటు గోడౌన్లు గురించి సంబంధిత అధికారులకు తెలియదా ? అంటే ఎంతో బాగా తెలుసు కానీ ఏమాత్రం చర్యలు తీసుకోరు గతంలో బద్వేలు గోదాములో పనిచేసిన ఒక అధికారి నేరుగా ఒక స్మగ్లర్ ఏర్పాటుచేసిన వాహనంలో రేషన్ బియ్యాన్ని లోడ్ చేస్తూ ఉన్నత అధికారులకు పట్టుపడ్డాడు ఆ తర్వాత స్మగ్లర్లే పై అధికారులతో మాట్లాడి వారు అడిగిన ముడుపులిచ్చి తిరిగి అదే అధికారిని బద్వేలు గోదాంకు తెచ్చుకున్నారు గోదాంలో పనిచేస్తున్న కొందరు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఈ వ్యవహారం నడుస్తున్నట్లు సమాచారంఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు నల్ల బజారుకు ప్రైవేటు వ్యక్తుల సాయంతో తరలించారు ఈ విషయంపై అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదులు వచ్చినప్పటికీ తాము ఎన్నికల నిర్వాహనకు వచ్చిన అధికారులమని చెప్పి ఫిర్యాదులు పక్కన పెట్టారు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ఫిర్యాదులు అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ సిబ్బంది స్మగ్లర్లను తమదైన పద్ధతిలో బెదిరించి బాగానే వారి నుంచి ముడుపులు దండుకున్నారు ఈ విషయం ఇప్పటికీ చర్చగానే ఉంది ఇంకో విషయం ఏమంటే సగ్లర్లు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు పండుగల సమయంలో వారికి సన్మానాలు సత్కారాలు చేస్తూ ఉంటారు ఎక్కువ శాతం రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు రవాణా చేస్తుండగా మిగిలిన బియ్యాన్ని ముందుగానే ఒప్పందం చేసుకున్న రైస్ మిల్లులకు తరలించి అక్కడ పాలిష్ పట్టించి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తుంటారు గతంలో బద్వేలు పట్టణంలో అధికారులు రెండు మూడు రైస్ మిల్లులో పాలిష్ పట్టిన రేషన్ బియ్యం పట్టుకున్న సందర్భాలు లేకపోలేదు ఇవి కేవలం నామమాత్రం చర్యలే ప్రతినెల 300 నుంచి 350 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్మగ్లర్ల పరం అవుతుందంటే వారి నెట్వర్క్ ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుంది వారి అక్రమ సంపాదన కూడా కంప్యూటర్ లెక్కలు కూడా అందవని చెప్పాలి పైకి పెద్ద మనుషుల స్థాయిలో చలామణి అయ్యే ఆ స్మగ్లర్లు ఎవరు అనేది అందరికీ బాగా తెలుసు బద్వేల్ లో ఒక స్మగ్లర్ కేవలం సైకిల్ పై తిరుగుతూ పైకి బిల్డప్ ఇస్తుంటాడు దాదాపు ఐదు కోట్ల రూపాయలతో ఇప్పుడు ఇంటి నిర్మాణం బద్వేలు పట్టణంలో చేస్తున్నాడు ఇది కూడా అందరికీ బాగా తెలుసు కేవలం అక్రమ సంపాదన రేషన్ బియ్యం అక్రమ తరలింపు కారణంగానే ఇదంతా సాధ్యమైంది రేషన్ బియ్యం అక్రమ తరలింపు గురించి సంబంధిత అధికారి ప్రశ్నించేందుకు పలుమార్లు అధికారి సెల్ఫోన్ కు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999